కోటపల్లి సహకార సంఘంలో

రూ.41.36 లక్షల లెక్క తేల్చాలి



3లో

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 36 మంగళవారం 20 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల- 5 రూ

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి



3లో

## యెమెన్ ట్రైనింగ్ క్యాంప్‌పై హౌతీల దాడి..



2లో

- ప్రభుత్వ భద్రతా బలగాల శిక్షణ శిబిరంపై దాడి
- ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ రెబెల్స్
- హౌతీల ఆధీనంలో ఉన్న ప్రాంతాలను తిరిగి స్వాధీనం

## ఎల్‌నినో సంక్షోభం ప్రకృతి వైపరిత్యం కాదు..

- తెలంగాణలో నెలకొన్న తీవ్ర కరువు.
- కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతే.. ● 23 ప్రశ్నలతో దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ
- ఎల్‌నినో, కరువు పరిస్థితులపై వాతావరణ శాఖ ఏప్రిల్‌లోనే హెచ్చరించి



2లో

## నెట్ జీరో క్యాంపస్‌గా ఎన్ఐయూఎం ప్రాంగణం



హైదరాబాద్, **నీలగిరి వార్త**పట్టణపాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ సమస్యల పరిష్కారంలో పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ భారత ఫ్యూచర్ సిటీలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్(ఎన్ఐయూఎం) నూతన ప్రాంగణాన్ని నిర్మించనున్నారు. సుమారు రూ.200 కోట్లు ఇందుకు వెచ్చిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం 20 ఎకరాల భూమిని కేటాయించింది. 2028 జూన్ 2 నాటికి భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. 2009లో జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్ధరణ మిషన్ కింద ఈ సంస్థ భవనానికి కేంద్ర ప్రభుత్వం రూ.50 కోట్లు కేటాయించింది. ప్రస్తుత ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో 20 ఎకరాలు కేటాయించడంతో నూతన ప్రాంగణ నిర్మాణానికి మార్గం సుగమం అయిందని పురపాలక శాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

మిగతా 2లో

### సీఎం రేవంత్‌తో మధు యాష్కీ భేటీ



### 22 మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా వేయండి

-టీడీపీ దాడులతో నామినేషన్లు వేయలేకపోయాం

-ఈసీకి వైసీపీ వినతి



అమరావతి, **నీలగిరి వార్త**
రాష్ట్రంలోని 22 పట్టణ స్థానిక సంస్థల్లో కొత్తగా నామినేషన్లు స్వీకరించాలని లేదా ఎన్నికలను వాయిదా వేయాలని వైసీపీ సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఈసీ) కోరింది. అధికార టీడీపీ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ నేతల బృందం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాను కలిసి ఫిర్యాదు చేసింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు,

మిగతా 2లో



## ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి

### గవర్నర్, సీఎం దసరా శుభాకాంక్షలు

హైదరాబాద్, **నీలగిరి వార్త**
: రాష్ట్ర ప్రజలకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా, సీఎం రేవంత్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని.. ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, విజయాలు చేకూరాలని వేర్వేరు ప్రకటనల్లో ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో ధైర్యం, ధర్మ నిష్ఠ, సత్ప్రవర్తన, సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని గవర్నర్ ఆకాంక్షించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని.. పండుగ సందర్భంగా జమ్మిచెట్టుకు పూజలు చేయడం, జమ్మి ఆకులను బంగారంగా భావించి పెద్దలకు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకోవడం ప్రత్యేక సంప్రదాయమని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ కూడా వేర్వేరు ప్రకటనల్లో దసరా శుభాకాంక్షలు తెలిపారు.




## పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

- కేసీఆర్ హయాంలో రూ.8వేల నుంచి 16,600 చేశాం
- ఇతర విభాగాలకూ గ్రూప్ విధానం అమలుచేయాలి
- కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తా
- బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు స్పష్టం సిద్దిపేట కార్మికులతో కలిసి అల్పాహారం, ఆత్మీయ పలుకరింపు
- దసరా పండుగ సందర్భంగా చీరలు, డ్రెస్‌లు అందజేసి శుభాకాంక్షలు



సిద్దిపేట, అక్టోబర్ 19 **నీలగిరి వార్త**
: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లయినా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు జీతాలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నా వారి జీతాలు మాత్రం పెరుగక ఇంటి అద్దెలు, విద్యుత్ బిల్లులు, రవాణా ఖర్చులతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే కార్మి కుల జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇతర మున్సిపల్ విభాగాల కార్మికులకూ గ్రూపు వి

మిగతా 2లో

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల

అమరావతి, ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14 వ తేది ఎన్నికల షెడ్యూల్‌లో ప్రకటించిన విధముగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు.రాష్ట్రంలో మొత్తం 28 జిల్లా ప్రజా పరిషత్‌ల పరిధిలో 659 జెడ్పీటీసీ స్థానాలకు, 659 మండల ప్రజా పరిషత్‌ల పరిధిలో 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొత్తం 663 జెడ్పీటీసీ స్థానాల్లో నాలుగు, 9,858 ఎంపీటీసీ స్థానాల్లో 29 స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు.

**ఎన్నికల ముఖ్య వివరాలు:**

రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సుమారు 2.81 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో సుమారు 1.38 కోట్ల మంది పురుషులు, 1.42 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా ప్రజా పరిషత్‌లకు 28 మంది రిటర్నింగ్ అధికారులు, 659 మండల ప్రజా పరిషత్‌లకు 687 మంది రిటర్నింగ్ అధికారులు, అదనంగా 1,374 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించనున్నారు.పోలింగ్ నిర్వహణ కోసం మొత్తం 35,333 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,41,332 మంది ఇతర పోలింగ్ అధికారుల సేవలను వినియోగించుకోనున్నారు.

**పోలింగ్ కేంద్రాలు, భద్రతా ఏర్పాట్లు:**

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం మొత్తం 35,333 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటిలో 9,966 సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, 9,186 అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, 16,181 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వివరించారు.

అభ్యర్థుల డిపాజిట్, ఎన్నికల వ్యయ పరిమితి:

ఎంపీటీసీ సభ్యులుగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు డిపాజిట్ మొత్తం రూ.1,500 కాగా, ఇతర అభ్యర్థులకు రూ.3,000గా నిర్ణయించారు. జెడ్పీటీసీ సభ్యులుగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు డిపాజిట్ రూ.3,000 కాగా, ఇతర అభ్యర్థులకు రూ.6,000గా నిర్ణయించారు.

**ఎన్నికల వ్యయ పరిమితి:**

ఎంపీటీసీ అభ్యర్థులకు రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన రిజర్వేషన్లు, ఇతర వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు.

**నామినేషన్ కేంద్రాల్లో శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి**

నామినేషన్ కేంద్రాల వద్ద చోటుచేసుకున్న ఘటనలపై సంబంధిత జిల్లా కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకుని, తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని కొన్ని నామినేషన్ కేంద్రాల వద్ద చిన్నపాటి ఘర్షణలు, హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడంతో మైదుకూరు మునిసిపాలిటి లోని కొన్ని వార్డులలో నామినేషన్ పత్రాలు చినిగిపోయినట్లు జిల్లా కలెక్టర్, కడప నివేదిక సమర్పించారు.

## 22 మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా వేయండి

నారాయణమూర్తి తదితరులు కమిషనర్‌ను కలిసి దాడులకు సంబంధించిన వీడియో ఆధారాలతో కూడిన పెన్‌డ్రైవ్‌ను, మూడు వినతిపత్రాలను సమర్పించారు. అనంతరం అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఓటమి భయంతోనే టీడీపీ కార్యకర్తలు తమ నామినేషన్ పత్రాలను చించివేశారని, కొన్నిచోట్ల పోలీసులు వారికి సహకరించగా, మరికొన్ని ప్రాంతాల్లో పోలీసులే స్వయంగా పత్రాలను లాక్కున్నారని ఆరోపించారు.ఈ 22 పురపాలక సంఘాల్లో మొత్తం 809 వార్డులు/డివిజన్లు ఉండగా, కేవలం 321 చోట్ల మాత్రమే తమ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగలిగారని వైసీపీ వివరించింది. మిగిలిన 488 చోట్ల తమ పార్టీ తరఫున అభ్యర్థులే లేకుండా చేశారని, 8 మున్సిపల్ ఛైర్మన్ పదవులకు కూడా నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని తెలిపింది. మైదుకూరులో 19 నామినేషన్ పత్రాలను చించివేసిన నేపథ్యంలో ఎన్నికల సంఘం అక్కడ ఎన్నికలను వాయిదా వేసిందని, అదే తరహా చర్యలు ఈ 22 ప్రాంతాల్లోనూ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎంపీలు మిథున్ రెడ్డి, గురుమూర్తి, అవినాశ్ రెడ్డిపై జరిగిన దాడులను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆత్మకూరు, కనిగిరిలో స్క్రూటినీ కేంద్రాల్లోనే నామినేషన్ పత్రాలను చించివేశారని తెలిపారు. ప్రొద్దుటూరు, కుప్పంలో వైసీపీ కార్యకర్తలపై దాడులు జరిగాయని, కుప్పంలో ఛైర్మన్ అభ్యర్థి విజయ్ కుమార్ అపహరణకు గురయ్యారని, ఆయన ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అపహరణకు గురైన అభ్యర్థులను వెంటనే కాపాడి, వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోరారు. సీసీటీవీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయాలన్న హైకోర్టు ఆదేశాలను పక్కాగా అమలు చేయాలని, హింసకు పాల్పడిన టీడీపీ నేతలపై కేసులు నమోదు చేయాలని, వారికి సహకరించిన అధికారులను ఎన్నికల విధుల నుంచి తక్షణమే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి మేయర్ అభ్యర్థి వాసు యాదవ్ బీసీ సర్టిఫికెట్ల అంశాన్ని నిబంధనల ప్రకారం, ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా పరిశీలించాలని కోరారు. ఏకగ్రీవాలను ప్రకటించే ముందు బాధితులైన తమ అభ్యర్థులకు మరోసారి అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో రాజ్యమేలుతున్న స్టేట్ టెర్రరిజం

నామినేషన్ పత్రాలు చించివేసి అక్రమంగా తిరస్కరించడం వంటి దుర్మార్గాలకు తెగబడ్డారని ఆరోపించారు. ఇంతటి అరాచకం సృష్టిస్తూ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు గంటల తరబడి ప్రెస్ మీట్లు పెట్టి, ఏమీ తెలియనట్లు నీతి వాక్యాలు వల్లెవేస్తూ, తాము చేసిన పాపాలను వైయస్సార్‌సీపీపై నెట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన సజ్జల ఆక్షేపించారు.

**ఎన్నికలంటే ఇంత భయమెందుకు?:**

ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ వేయడమే నేరమన్నట్లుగా చంద్రబాబు ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అసలు ఇంత పక్షపాతంగా జరుగుతున్న తతంగానికి ఎన్నికలు అని పేరు పెట్టడం ఎందుకు? ప్రజల్లో మీకు ఆదరణ ఉంటే, అభివృద్ధి చేసి ఉంటే నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించి ప్రజల ఆశీర్వాదం పొందాలి. సాధారణ ఎన్నికలు వచ్చేది మరో రెండేళ్ల తర్వాత మాత్రమే, అయినా ఎన్నికలంటే చంద్రబాబుకు ఎందుకింత భయం? ప్రజల తీర్పుకు భయపడే పాలకులే ఎన్నికల్లో పోటీని అడ్డుకుంటారు. నామినేషన్ కేంద్రాల్లో టీడీపీ మూకలకు యథేచ్ఛగా ప్రవేశం కల్పిస్తూ, వైయస్సార్‌సీపీ అభ్యర్థులకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం చంద్రబాబు పాలనలో సీఎంఓలో ఒక విభాగంలా మారిపోయింది.

**పోలీసులే టీడీపీ మూకలకు రక్షణ కవచం:**

అభ్యర్థులను రక్షించాల్సిన పోలీసులే టీడీపీ గూండాలకు రక్షణ కవచంగా నిలబడి సహకరిస్తున్నారు. ప్రొద్దుటూరులో మా చైర్మన్ అభ్యర్థిని భద్రంగా తీసుకెళ్లి స్క్రూటినీ చేయిస్తామని నమ్మబలికిన పోలీసులే గేటు లోపలికి తీసుకెళ్లి టీడీపీ మూకలకు అప్పగించారు. పోలీసుల సమక్షంలోనే మా అభ్యర్థిపై దాడి చేసి, చొక్కా చించి, మెడలోని బంగారు గొలుసు లాక్కున్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రసాద్ రెడ్డితో ఎస్పీ హామీ ఇచ్చారని ఒప్పించి మరీ తీసుకెళ్లి ఈ దారుణానికి ఒడిగట్టారు. ఈ దాడులకు నిరసన తెలిపిన మా శ్రేణులపై తిరిగి పోలీసులే లాఠీచార్జ్ చేశారు.

## యెమెన్ ట్రైనింగ్ క్యాంప్‌పై హౌతీల దాడి.. 53 మంది మృతి

యెమెన్‌లోని షబ్వా ప్రావిన్స్‌లో హౌతీలు సోమవారం భీకర దాడి చేశారు. ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ రెబెల్స్.. ప్రభుత్వ భద్రతా బలగాల శిక్షణ శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో 53 మంది మరణించగా, 200 మంది గాయపడ్డారని స్థానిక అధికారులు తెలిపారు.యెమెన్, యెమెన్‌లోని షబ్వా ప్రావిన్స్‌లో హౌతీలు సోమవారం భీకర దాడి చేశారు. ఇరాన్ మద్దతున్న హౌతీ రెబెల్స్.. ప్రభుత్వ భద్రతా బలగాల శిక్షణ శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో 53 మంది మరణించగా, 200 మంది గాయపడ్డారని స్థానిక అధికారులు తెలిపారు. శిక్షణ కార్యక్రమం జరుగుతున్న సమయంలో హౌతీలు తమ భద్రతా దళాలపై మూడు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించారని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

కాగా.. యెమెన్ ట్రైనింగ్ క్యాంపును లక్ష్యంగా చేసుకుని దాడి చేశామని హౌతీ మిలిటరీ ప్రతినిధి యహ్యా సరీ ఎక్స్‌లో తెలిపారు. ఆ శిక్షణ శిబిరాన్ని సౌదీ బలగాలు నడుపుతున్నాయని ఆయన చెప్పారు. అయితే, సరీ కామెంట్లపై సౌదీ అధికారులు స్పందించలేదు. హౌతీల ఆధీనంలో ఉన్న ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వ బలగాలు ఈనెల నుంచి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. కాగా.. గత నెలలో బాబ్ ఎల్ మండెబ్ జలసంధిని హౌతీలు దాటడంతో హూతీలకు, సౌదీల నేతృత్వంలోని కూటమి మద్దతు ఉన్న అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన యెమెన్ ప్రభుత్వానికి మధ్య భీకరంగా పోరు జరుగుతోంది.

## సీఎం రేవంత్‌తో మధు యాష్కీ భేటీ

ఇటీవల ఆలిండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మధుయాష్కీగౌడ్ సీఎం రేవంత్‌రెడ్డిని ఎంసీహెచ్చార్డీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఆలిండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మధుయాష్కీగౌడ్ సీఎం రేవంత్‌రెడ్డిని ఎంసీహెచ్చార్డీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మధుయాష్కీకి సీఎం శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు, సంక్షేమ పథకాల అమలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తదితర అంశాలపై వారు చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్న అభిప్రాయం ఈ సమావేశంలో వ్యక్తమైంది. అలాగే ఆలిండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని సీఎం మధుయాష్కీకి హామీనిచ్చారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

ధానాన్ని వర్తింపజేయాలని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తానని స్పష్టంచేశారు. దసరా పండుగను పురసరించుకొని సోమవారం సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులతో హరీశ్‌రావు ఆత్మీయంగా ముచ్చటించారు. వారితో కలిసి టిఫిన్ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన సొంత ఖర్చులతో మహిళా కార్మికులకు చీరలు, పురుషులకు ప్యాంట్లు, షర్టులు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు చేస్తున్న సేవకు తన వంతుగా గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్ట వివరించారు. పట్టణం పరిశుభ్రంగా కనిపించడం వెనుక వారి కష్టం, త్యాగం, నిరంతర శ్రమ దాగి ఉన్నాయని చెప్పారు.

**కాంగ్రెస్ హయాంలో ఎప్పుడూ కష్టాలే**

కాంగ్రెస్ పాలనలో కార్మికులకు ఎప్పుడూ కష్టాలేనని హరీశ్‌రావు విమర్శించారు. నాటి రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో పారిశుధ్య కార్మికులకు మూడు, ఐదు, ఆరు నెలలపాటు జీతాలు అందని పరిస్థితులు ఉండేవని దుయ్యబట్టారు. వేతనాల కోసం కార్మికులు ఎర్రజెండాలు పట్టుకొని ఆర్డీవో కార్యాలయాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేయాల్సి వచ్చేదని ఆయన గుర్తుచేశారు. అప్పట్లో ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనం రూ.8,300 మాత్రమే ఉండేదని, కాంట్రాక్టర్ల ప్రమేయంతో జీతాలు సకాలంలో అందడంలోనూ ఇబ్బందులు ఎదురయ్యేవని పేరొన్నారు. అసెంబ్లీలో కార్మికుల గొంతుకగా నిలుస్తాంపారిశుధ్య కార్మికుల వేతనాల పెంపు, ఇతర మున్సిపల్ విభాగాలకు గ్రూపు విధానం విస్తరణ, ఉద్యోగుల కుటుంబాలకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

## రోడ్డు తవ్వేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు

100 మీటర్ల మేర ట్రాక్టర్‌తో దున్నేశారని, గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు అధికారులు వివరించారు. సాయంత్రంలోపు అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యులపై తీసుకోవాల్సిన చర్యలపై పవన్ కళ్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు సౌకర్యం కలిగించే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం క్షమించరాని నేరమని, పల్లెపండుగ రోడ్డు ధ్వంసం చేసిన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు పెట్టాలని ఆదేశించారు. ప్రజా ధనంతో నిర్మించిన రహదారిని ధ్వంసం చేయడం అనేది దుర్మార్గపు చర్య అనీ, ఆ చర్యలకి పాల్పడ్డ నాయకులు, వారి వెనుక ఉన్నవారినీ కూడా చట్టం ముందు నిలబెట్టాలని స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం ఇచ్చే మౌలిక సదుపాయాలుకి ఎవరు నష్టం చేశారో వారి నిజ స్వరూపం అందరికీ తెలియచేయాలి అన్నారు. అనంతసముద్రం, పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య రోడ్డును ధ్వంసం చేసిన వ్యక్తులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ని వర్తింపజేసి జరిగిన నష్టాన్ని వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

## ఎల్‌నినో సంక్షోభం ప్రకృతి వైపరిత్యం కాదు..



తెలంగాణలో నెలకొన్న తీవ్ర కరువు, ఎల్‌నినో పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం కాదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ అన్నారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపా లనా వైఫల్యం, నేరపూరిత నిర్లక్ష్యం వల్ల ఏర్పడిన మానవ తప్పిదమేనని మండిపడ్డారు.ఎల్‌నినో, కరువు పరిస్థితులపై వాతావరణ శాఖ ఏప్రిల్‌లోనే హెచ్చరించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల పాటు నిద్రపోయిందని దాసోజు శ్రవణ్ విమర్శించారు. వర్షకాలం ముగిసి పంటలు ఎండిపోయాక జీవో నెం.1523 ద్వారా కేబినెట్ సబ్ కమిటీని వేయడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. కేసీఆర్‌పై రాజకీయ కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేస్తూ 1,000 టీఎంసీలకు పైగా ప్రాణహిత వరద నీటిని సముద్రం పాలు చేశారని ఆరోపించారు. విద్యుత్ డిమాండ్‌ను సరిగ్గా అంచనా వేయలేక రోజుకు రూ. 42.92 కోట్ల ప్రజాధనాన్ని అధిక రేట్లకు కొనుగోలు చేస్తూ తగలేశారని అన్నారు.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రభుత్వం ముందు ఐదు కీలక డిమాండ్లను ఉంచారు. సబ్-కమిటీకి 15 రోజుల గడువు విధించి తగిన నిధులు సమకూర్చాలని, కరవు పరిస్థితులపై చర్చించేందుకు వెంటనే ఉభయ సభల ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి రూ. 20,000 కోట్ల అత్యవసర సప్లిమెంటరీ బడ్జెట్‌ను ఆమోదించాలని కోరారు. అలాగే కరవు ఖర్చులు, నీటి వృథా, విద్యుత్ కొనుగోళ్లపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయడంతో పాటు, పంట నష్టపోయిన ప్రతి రైతుకూ, కౌలు రైతులకూ తక్షణమే ఎకరాలవారీగా పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## జియో ఐపీవోకు చరిత్రలోనే రికార్డు స్థాయి స్పందన..

రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ (జేపీఎల్) పబ్లిక్ ఇష్యూకు అంతర్జాతీయ, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి భారీ స్పందన లభించింది. ఐపీఓకు ముందు నిర్వహించిన యాంకర్ బుక్‌లో సుమారు రూ.2.5 లక్షల కోట్ల విలువైన బిడ్లు వచ్చినట్లు పలు నివేదికలు వెల్లడించాయి. భారత క్యాపిటల్ మార్కెట్ చరిత్రలో ఒక ఐపీవో యాంకర్ బుక్‌కు ఈ స్థాయిలో డిమాండ్ రావడం ఇదే తొలిసారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

మొత్తం రూ.30,213 కోట్ల సమీకరణ లక్ష్యంలో భాగంగా యాంకర్ బుక్ ద్వారా రూ.8,110 కోట్ల విలువైన షేర్లను కేటాయించేందుకు ఉంచగా.. వాటి కోసం వచ్చిన బిడ్లు అందుబాటులో ఉన్న మొత్తానికి 30 రెట్లకుపైగా ఉన్నట్లు సమాచారం. జియో యాంకర్ బుక్‌లో ప్రపంచంలోని ప్రముఖ పెట్టుబడి సంస్థలు పాల్గొన్నట్లు సమాచారం. బ్లాక్‌రాక్, క్యాపిటల్ గ్రూప్, ఫిడెలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్, టీ. రో ప్రైస్, ష్రోడర్స్, జేపీ మోర్గాన్ అసెట్ మేనేజ్‌మెంట్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, ఇన్వెస్కో, జానస్ హెండర్సన్ వంటి సంస్థలు బిడ్లు దాఖలు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (క్యూఐఏ), నార్వేకు చెందిన నార్జెస్ బ్యాంక్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కూడా ఆసక్తి చూపినట్లు సమాచారం.

## నెట్ జీరో క్యాంప్‌సగాఎన్ఐయూఎం ప్రాంగణం

నెట్ జీరో క్యాంపస్

సహజ వనరులకు ప్రాధాన్యత ఇస్తూ నెట్ జీరో క్యాంపస్ ఏర్పాటు చేస్తున్నారు. సంజయ్ పూరి ఆర్కిటెక్ట్స్ ఈ ప్రాంగణానికి రూపకల్పన చేసింది. సహజ భూ స్వరూపానికి అనుగుణంగా భవనాలు నిర్మించనున్నారు. మూడింట రెండొంతుల భూమిని పచ్చదనం కోసం కేటాయిస్తారు. సౌర విద్యుత్తు, వర్షపు నీటి సంరక్షణ, నీటి నిల్వ జలాశయం, శుద్ధి చేసిన మురుగునీటి పునర్ వినియోగం ఏర్పాట్లు ఉంటాయి. పునర్ వినియోగ నిర్మాణ వ్యర్థాలు 80 శాతం వినియోగిస్తారు. మట్టి గుమ్మటాలు, జాలీ తెరలు, విశాలమైన పైకప్పు, సహజ గాలి ప్రసరణ ఉండే కిటికీల నిర్మాణాలు ద్వారా భవనం చల్లగా ఉంచేలా రూపకల్పన చేశారు.

# పక్కింటి వారి మాటలు భరించలేక ఉరి వేసుకొని మహిళ మృతి

**చిట్టిగిద్ద గ్రామంలో వివాహిత మహిళ మృతి**

**మృతురాలి తండ్రి. ఉంగరం నర్సింలు ఫిర్యాదు మేరకు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపిన ఎస్సై కె. గిరి. పోలీస్ సిబ్బంది**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతిని నవాబు పెట్ మండలం**





నవాబుపేట చిట్టిగిద్ద గ్రామానికి చెందిన సుమలత భర్త అయ్యగల్ల ఆశీర్వాదం వయస్సు (27) అనే వివాహిత మహిళ మృతి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది. పోలీసులకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం, సుమలతకు సుమారు 10 సంవత్సరాల క్రితం ఆయాగళ్ళ ఆశీర్వాదంతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నెల 16వ తేదీన ఉదయం సుమలత కుమార్తె అనన్యశ్రీ ఇంటి ముందు ఆడుకుంటుండగా, ఉదయాన్నే ఎందుకు ఆడుకుంటున్నావని ఆమెను మందలించినట్లు సమాచారం. ఈ సమయంలో ఆ మాటలు విన్న వారి పాలివారైనా ఇంటి పక్కనే వారు పెద్ద అనిత, చిన్న అనిత మరియు చిన్న అనిత భర్త ఆనందం కలిసి సుమలతను దూషించినట్లు సమాచారం. ఈ విషయాన్ని సుమలత తన భర్త ఆశీర్వాదానికి తెలియజేయగా, ఆయన కూడా ఆమెను మందలించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో సుమలత తీవ్ర మనస్తాపానికి గురైనట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. అనంతరం, 18-10-2024న సాయంత్రం సమయంలో సుమలత ఉరివేసుకునగ అది చూసి తన భర్త ఉరి వేసుకున్న తాడును కోసి కొనఊపిరితో ఉన్న తన భార్యని దగ్గరలో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ వికారాబాద్ కి తీసుకువచ్చిన కొద్దిసేపటికి మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన , మృతికి గల కారణాలు, ఘటనకు దారితీసిన పరిస్థితులు మరియు సంబంధిత వ్యక్తుల పాత్రపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో వెల్లడయ్యే వాస్తవాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# కోటపల్లి సహకార సంఘంలో రూ.41.36 లక్షల లెక్క తేల్చాలి

**150 కుటుంబాలకు న్యాయం చేయాలి.. నిధుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలి**

**మాజీ అధ్యక్షుడు నక్కల బందయ్య డిమాండ్**

నీల గిరి వార్త వికారాబాద్ జిల్లాప్రతి నిది
కోటపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి సంబంధించిన రూ.41,36,400 నిధుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సంఘం మాజీ అధ్యక్షుడు నక్కల బందయ్య డిమాండ్ చేశారు. సంఘం మాజీ అధ్యక్షుడు రాయరాల అనంతిపై విచారణ జరిపి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. సంఘానికి సంబంధించిన రూ.41.36 లక్షల నిధుల వినియోగంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, నిధులు ఏ విధంగా ఖర్చు చేశారు? వాటి వినియోగానికి సంబంధించిన లెక్కలు ఏమిటి? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని నక్కల బందయ్య కోరారు. నిధుల వ్యవహారంలో ఏవైనా అవకతవకలు జరిగినట్లు విచారణలో నిర్ధారణ అయితే, అందుకు బాధ్యులైన వారి నుంచి నిబంధనల ప్రకారం సొమ్మును రికవరీ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిధుల లెక్కలు వెల్లడించాలి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
సహకార సంఘం నిధులు సభ్యుల ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన బాధ్యత సంబంధిత పాలకవర్గం, అధికారులపై ఉందని నక్కల బందయ్య పేర్కొన్నారు. ఇంత పెద్ద మొత్తానికి సంబంధించిన నిధుల వ్యవహారంపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, అందుబాటులో ఉన్న రికార్డులు, లెక్కలు, సంబంధిత పత్రాలను పరిశీలించి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కోరారు. విచారణలో వెలుగులోకి వచ్చే



వాస్తవాల ఆధారంగా బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సంఘం నిధుల వ్యవహారంలో పారదర్శకత పాటించడం అత్యంత అవసరమని, సభ్యులకు నిధుల వినియోగంపై పూర్తి వివరాలు తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి? విచారణ ఎప్పుడు పూర్తవుతుంది? నిధుల లెక్కలపై స్పష్టత ఎప్పుడు వస్తుంది? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

150 కుటుంబాల ప్రయోజనాలను కాపాడాలి
కోటపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంపై ఆధారపడిన సుమారు 150 కుటుంబాలకు న్యాయం జరిగేలా అధికారులు తక్షణమే స్పందించాలని నక్కల బందయ్య విజ్ఞప్తి చేశారు. నిధుల వ్యవహారం కారణంగా సభ్యుల ప్రయోజనాలు దెబ్బతినకుండా చూడాలని,


ఇట్లు
మాజీ అధ్యక్షుడు N.బందయ్య

సంఘం కార్యకలాపాల్లో పారదర్శకతను పెంపొందించి సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. రూ.41.36 లక్షల నిధుల వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించడంతో పాటు, తప్పు చేసినట్లు నిర్ధారణ అయిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో అధికారుల స్పందన కోసం సంఘం సభ్యులు ఎదురుచూస్తున్నారని పేర్కొంటూ, 150 కుటుంబాలకు న్యాయం జరిగే వరకు సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఎం.డి. అమీనుద్దీన్, ఎన్. గోవిందు, డి. గోరెప్ప, డి. బుజ్జయ్య, ఆనం జయరాం, బి. యాదయ్య, బి. నందు, కె. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవత పోచమ్మ ఆసిస్సులు అందరిపై ఉండాలి

**కుల్కచర్లలో పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న విద్యాధికారి హరిచందర్, ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్.**






నీలగిరి వార్త వికారాబాద్ జిల్లాప్రతినిది, కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో గ్రామ దేవత శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయ, ధ్వజ స్తంభం ఉత్సవాలలో విద్యాధికారి హరి చందర్,చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ అమ్మవారిని భక్తిశ్రద్ధల తో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధి లో ప్రత్యేక పూజలు నిర్వహించి,మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అమ్మవారి అనుగ్రహం ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, అమ్మవారి మాలధారణ భవాని మాతలు,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,గ్రామ పెద్దలు, భక్తులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**





నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్
సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి మండపాల వద్ద నిర్వహించిన అమ్మ వారి ప్రత్యేక పూజల్లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాచుపల్లి కౌసల్య కాలనీలోని శ్రీ వెంకట రామాలయం, నిజాంపేట్ డివిజన్ లోని దుర్గా మాత ఆలయం, బండారి లేఔట్ కట్ట మైసమ్మ ఆలయంలో, నిజాంపేట్ డివిజన్ కేటీఆర్ కాలనీలో అసోసియేషన్ సభ్యులు వార్లు ఏర్పాటు చేసుకున్న దుర్గా దేవి అమ్మవారిని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపి.వివేకానంద్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శక్తి స్వరూపిణీ, ఆదిపరాశక్తి అయిన దుర్గామాత దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వ ర్యాలు ప్రసాదించాలని జీవించాలన్నారు. అనంతరం కేటీఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గారు, ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ బీఆర్ఎస్ సర్కిల్ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, ప్రణయ ధనరాజ్, దేవి చందు, రవికిరణ్, మరియు నాయకులు, యువకులు, అసోసియేషన్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న బిజెపి సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ కంజర్ల కృష్ణ మూర్తి..



రామచంద్రపురం నీలగి రి వార్త.. దేవి శరన్నవ రాత్రి మహోత్స వాలు పురస్క రించు కొని పటాన్చెరు నియోజకవ ర్గం భారతీ నగర్ డివిజ న్లో జరిగిన సుమారు 19 వివిధ దేవి శరన్నవరాత్రి మహోత్స వాలలో పాల్గొన్న బిజెపి సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ కన్వీనర్ కంజర్ల కృష్ణమూ ర్తి . శ్రీదేవి నవరాత్రులలో అన్న ప్రసాదాల కొరకు అలాగే అమ్మవారి అలంకరణ కొరకు చందాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాలలో సునంద కృష్ణమూర్తి, రాజేందర్ చారి, సాయి వెంకట హర్ష తదిత రులు పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని భారతదేశం సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం జరిగింది.

## అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ప్రగతి ఎన్క్లేవ్, ఎఫ్సీఐ కాలనీలలో అట్టహాసంగా వేడుకలు..**



మియాపూర్ నీలగిరి వార్త..ప్రగతి ఎన్క్లేవ్, ఎఫ్సీఐ కాలనీలలో బీఆర్ఎస్ నాయకులు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను పేర్చి, ఆటపాటలు, కోలాటాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మహిళలకు బతుకమ్మ కానుకలు అందజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఐకమత్యంతో ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీల పెద్దలు, మహిళలు, యువత, ఏఆర్పీ టీమ్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# చింతపల్లి సాయి సన్నిధిలో జర్నలిస్టులకు ఘన సన్మానం



చింతపల్లి నీలగిరి వార్త
చింతపల్లి సాయి సన్నిధి లో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఆదివారం జర్నలిస్టులు సాయి సన్నిధి దేవాలయాన్ని సందర్శించగా ఆలయ కమిటీ అధ్యక్షులు మంచి కంటి ధనంజయ ఆహ్వానించి సాయి సన్నిధిలో జర్నలిస్టులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులతో గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో కీలక భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు ధర్మం సంస్కృతి సాంప్రదాయాలు దైవం పట్ల ప్రసార పత్రికా మాధ్యమాలలో ప్రచారం చేయాలని తెలిపారు. దేవాలయాన్ని నిర్మించి 19 సంవత్సరాలు పూర్తవుతుందని అంచలంచలుగా అభివృద్ధి సాధించిన దేవాలయం నేడు గోశాలతో ఎక్కడలేని విధంగా గో సంరక్షణ జరుగుతుందని తెలిపారు. గోవుని పూజించినట్లయితే సాక్షాత్తు కోటి దేవుళ్లను పూజించినట్టే అన్నారు. దేవాలయ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర సైతం ఉందని తమ ఆహ్వాన మేరకు దేవాలయాన్ని సందర్శించిన విలేకరులను గౌరవించుకోవడం తమ విధి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొరిమి శెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి తడకమళ్ళ శ్రీనివాస్, గోకులం కార్యనిర్వాహకులు కుంభం పుల్లారెడ్డి,

# చింతపల్లి సాయి సన్నిధిలో శరన్నవరాత్రి వేడుకలలో నవదుర్గ హోమం కుంకుమార్చన



చింతపల్లి నీలగిరి వార్త , చింతపల్లి సాయి సన్ని ధిలో శరన్నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు ఆదివారం "శ్రీ దుర్గాదేవి అవతారం", నవదుర్గా హోమం, కుంకుమార్చన"ఘనంగా నిర్వహించారు. అమ్మవా రికి ప్రత్యేక పూజలు నిర్వహించగా పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు దేవాలయ ప్రాంగణంలో హరికథ ప్రారాయణాన్ని జల్ల జయరాములు చే నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మం రామాయణం మహాభారతం విశిష్టతను తెలియజేశారు. అనంతరం నైవేద్యాలు "108 వ పుణ్యతిథి" (సమాధి) ఉత్సవాల సందర్భంగా 108 కలశాలతో శ్రీ సాయినాథుల వారికి సుగంధ చందనాభిషేకం, సువాసిని పూజా కార్యక్రమాలు కన్నులపండుగగా జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు మంచి కంటి ధనంజయ మాట్లాడుతూ దేవాలయాన్ని సందర్శించే భక్తులకు అమ్మవారి దర్శనాన్ని ఆశీస్సులు అందించాలని నవరాత్రులు పూజలు నిర్వహించి హోమం కుంకుమార్చన నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మైనంపల్లి గ్రామపంచాయతీ కార్మికులకు దసరా కానుక అందించిన సర్పంచ్

**దసరా పండగ అందరి కుటుంబాలలో ఆనందాన్ని నింపాలి**

**మైనంపల్లి సర్పంచ్ కొర్ర రామ్ సింగ్**




దేవరకొండ నీలగిరి వార్త ,దసరా పండుగ ప్రతి హిందువు కుటుంబాలలో ఆనందాన్ని అష్టైశ్వర్యాలని ప్రసాదించాలని ఆ దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మైనంపల్లి సర్పంచ్ కొర్ర రామ్ సింగ్ అన్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మా మైనంపల్లి గ్రామపంచాయతీ కార్మిక సిబ్బందికి ఆదివారం దసరా కానుకగా కొత్త బట్టలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పారిశుద్ధ్యలో కార్మికుల పాత్ర ఎంతో ఉందని వారందరి కుటుంబాలలో ఆనందాన్ని నింపాలని దసరా కానుక అందించానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో.... దసరా వేళ మద్యం సిండికేట్ల దందా

**బెల్ట్ షాపులకు యథేచ్ఛగా మద్యం తరలింపు.. బాటిల్‌పై రూ.20 నుంచి రూ.100 వరకు అదనపు వసూళ్లు**

**ప్రభుత్వ ధరలకు తిలోదకాలు.. చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు?**



కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి రమేష్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో మద్యం సిండికేట్ల దందా యథేచ్ఛగా సాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మద్యం దుకాణాల్లో విక్రయించాల్సిన మద్యాన్ని బెల్ట్ షాపులు, హోల్‌సేల్ పాయింట్లకు తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా దసరా పండుగను ఆసరాగా చేసుకొని కొన్ని ప్రాంతాల్లో మద్యం విక్రయదారులు ధరలను పెంచి వినియోగదారుల జేబులకు చిల్లులు పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయాలు జరుగుతున్నాయా? బెల్ట్ షాపులకు మద్యం సరఫరా వెనుక ఎవరున్నారు? అధిక ధరల వసూళ్లను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ ఏం చేస్తోంది? అన్న ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. పండుగ వేళ మద్యం విక్రయాలు పెరుగుతాయని తెలిసినా సంబంధిత అధికారులు ముందస్తు తనిఖీలు చేపడుతున్నారా? నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటున్నారా? అన్నది చర్చనీయాంశంగా మారింది. మద్యం విక్రయాలపై పర్యవేక్షణ కొరవడితే సామాన్య వినియోగదారులే అదనపు భారాన్ని భరించాల్సి వస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**మొత్తం 34 మద్యం దుకాణాలు.. సిండికేట్ల దే ఆధిపత్యం?**

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో మొత్తం 296 మద్యం దుకాణాలు ఉన్నట్లు సమాచారం. రెండేళ్ల కాలానికి లైసెన్సులు పొందిన ఈ దుకాణాల ద్వారా నిబంధనలకు అనుగుణంగా మద్యం విక్రయాలు జరగాలి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అనుగుణంగా అమ్మకాలు చేపట్టాలి. అయితే కొన్ని ప్రాంతాల్లో ఐదు నుంచి పది లేదా అంతకంటే ఎక్కువ దుకాణాల యజమానులు ఒక సమూహంగా ఏర్పడి సిండికేట్ల మాదిరిగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మండలాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పరిధు ల్లోని మద్యం దుకాణాల యజమానులు పర స్పరం కలిసి వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో పోటీ తగ్గించి, ధరలపై తమకు అనుకూలమైన పరిస్థితు లను సృష్టించుకుంటున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.
మద్యం విక్రయాల్లో సిండికేట్ల ప్రభావం పెరిగితే వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందడం కష్టమవుతుందని, ధరల విషయంలోనూ ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. అయితే సిండికేట్ల ఏర్పాటు, వాటి కార్యకలాపాలు, ధరల నియంత్రణపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**బెల్ట్ షాపులకు మద్యం తరలింపు.. ఎక్కడి నుంచి వస్తోంది?**

గ్రామాలు, పట్టణాల్లోని కొన్ని బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. మద్యం దుకాణాల నుంచి ఆటోలు, వ్యాన్ల ద్వారా ఉదయం, సాయంత్రం వేళల్లో మద్యం సరఫరా చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో మద్యం దుకాణాల్లో అందుబాటులో లేని బ్రాండ్లు సైతం బెల్ట్ షాపుల్లో లభిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.
మద్యం నిల్వలు, విక్రయాల రికార్డులు, సరఫరా వివరాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఏ దుకాణం నుంచి ఎంత మద్యం కొనుగోలు చేస్తున్నారు? ఎంత విక్రయిస్తున్నారు? సరఫరా చేసిన మద్యం ఎక్కడికి వెళ్తోంది? అనే అంశాలపై తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఉంది.
పండుగల సమయంలో మద్యం విక్రయాలు పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని కొందరు వ్యాపారులు ముందుగానే భారీగా నిల్వలు సమకూర్చుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనంతరం అధిక ధరలకు విక్రయిస్తూ లాభాలు పొందుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై అధికారులు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా మద్యం సరఫరా జరుగుతోందా లేదా అన్నది నిర్ధారించాల్సి ఉంది.

**సమయానికి ముందే షాపులు మూసివేత.. బెల్ట్ షాపుల్లో మాత్రం విక్రయాలు?**

కొన్ని ప్రాంతాల్లో మద్యం దుకాణాలు అనుమతించిన సమయానికి ముందే మూసివేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అదే సమయంలో బెల్ట్ షాపులు, ఇతర విక్రయ కేంద్రాల్లో మద్యం అందుబాటులో ఉంటోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.
నిబంధనల ప్రకారం దుకాణాల నిర్వహణ సమయాలు, మద్యం సరఫరా, నిల్వలు, విక్రయాలపై అధికారులు పర్యవేక్షణ చేపట్టాలి. అయితే ఒకవైపు దుకాణాలు మూసివేసి, మరోవైపు ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు నిజమైతే, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ అవసరం.దుకాణాల నుంచి బెల్ట్ షాపులకు మద్యం తరలింపులో ఎవరి పాత్ర ఉంది? రవాణా చేస్తున్న వాహనాలను తనిఖీ చేస్తున్నారా? నిబంధనలను ఉల్లంఘిస్తున్న వ్యాపారులపై ఎన్ని కేసులు నమోదు చేశారు? అనే ప్రశ్నలకు ఎక్సైజ్ శాఖ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

**ఒక్కో బాటిల్‌పై రూ.20 నుంచి రూ.100 అదనం!**

మద్యం ధరల విషయంలో వినియోగదారులకు ఎదురవుతున్న ఇబ్బందులు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఒక్కో బాటిల్‌పై రూ.20 నుంచి రూ.100 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా బెల్ట్ షాపుల్లో క్వార్టర్ బాటిల్‌పై రూ.20 నుంచి రూ.30 వరకు ఎక్కువగా తీసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.బ్రాండ్‌ను బట్టి ధరలు పెంచి విక్రయిస్తున్నారని, పండుగ రద్దీని ఆసరాగా చేసుకొని అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. పండుగ సమయంలో మద్యం కొనుగోలు చేయాలంటే నిర్ణీత ధర కంటే ఎక్కువ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పలువురు వాపోతున్నారు.
ఒక బాటిల్‌పై అదనంగా వసూలు చేసే మొత్తం చిన్నదిగా కనిపించినా, రోజుకు వందలాది బాటిళ్లు విక్రయిస్తే ఆ మొత్తం భారీగా పెరిగే అవకాశం ఉంది. ఇదే తరహాలో పలు ప్రాంతాల్లో విక్రయాలు సాగితే వినియోగదారుల నుంచి అదనంగా ఎంత మొత్తం వసూలవుతోందో అధికారులు లెక్కలు తేల్చాల్సిన అవసరం ఉంది.

**ఉన్నతాధికారులు స్పందించాలి.. తనిఖీలు ముమ్మరం చేయాలి!**

దసరా పండుగ వేళ మద్యం విక్రయాలు పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మద్యం దుకాణాల్లో విక్రయించే ధరలు, బిల్లుల జారీ, నిల్వలు, రవాణా, బెల్ట్ షాపులకు సరఫరా వంటి అంశాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి వసూళ్లు చేస్తున్నట్లు తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి. అలాగే అధికారుల నిర్లక్ష్యం లేదా అవినీతికి సంబంధించిన ఆరోపణలు ఉంటే వాటిపైనా విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.మద్యం విక్రయాల పేరుతో వినియోగదారుల జేబులకు చిల్లులు పడకుండా చూడాల్సిన బాధ్యత ఎక్సైజ్ శాఖదే. సిండికేట్లపై తనిఖీలు ఎప్పుడు? అధిక ధరల వసూళ్లకు అడ్డుకట్ట ఎప్పుడు? అక్రమ సరఫరాపై చర్యలు ఎప్పుడు? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

# ఆకలి తీర్చి ఆపన్నులకు అండగా లయన్స్ క్లబ్

**తరుణ్ తేజ్ జన్మదినం సందర్భంగా ప్రయాణికులకు అల్పాహారం పంపిణీ**




దేవరకొండ, నీలగిరి వార్త
ఆకలితో ఉన్న నిరుపేదలకు, అభాగ్యులకు అండగా నిలుస్తూ, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి చేయూతనందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ముందుకు సాగుతోందని క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి జంగయ్య అన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే భావనతో ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత సహాయం పేదలకు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. దేవరకొండ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకుడు నీల రవికుమార్ కుమారుడు తరుణ్ తేజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం దేవరకొండ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో హంగర్ రిలీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌కు వచ్చిన ప్రయాణికులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి జంగయ్య మాట్లాడుతూ, అన్ని జన్మల్లోకెల్లా మానవ జన్మ ఎంతో గొప్పదని పేర్కొన్నారు. మానవ జన్మ లభించిన ప్రతి ఒక్కరూ తోటి మనుషుల పట్ల కృతజ్ఞతాభావంతో వ్యవహరిస్తూ, సమాజంలోని పేదలు, నిరుపేదలు, ఆకలితో అలమటించే వారికి తమ వంతు సహాయం అందించాలని సూచించారు. ఇతరుల కష్టాలను గుర్తించి, వారికి అవసరమైన సమయంలో అండగా నిలిచినప్పుడే మానవ జన్మకు సార్థకత చేకూరుతుందని ఆయన అన్నారు.
సమాజంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారికి, కనీస అవసరాలు తీర్చుకోలేని పేదలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, ఆపదలో ఉన్నవారికి తోడ్పడటం వంటి కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. లయన్స్ క్లబ్ వంటి సేవా సంస్థలు ఉన్నంతకాలం పేదలకు, అవసరంలో ఉన్నవారికి తమ వంతు బాసటగా నిలుస్తామని స్పష్టం చేశారు. జన్మదినాలు, ఇతర శుభ సందర్భాలను కేవలం వ్యక్తిగత వేడుకలకే పరిమితం చేయకుండా, పేదలకు సహాయం చేయడం, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం వంటి సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు ఇతరులకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రధాన కార్యదర్శి కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి చిలుకూరి కాశీనాథ్, జోన్ చైర్మన్ గాజుల ఉషారాణి, సీనియర్ లయన్ గాజుల రాజేష్, గోవిందు కొండయ్య, కొండూరు ఆంజనేయులు, వస్కుల సత్యనారాయణ, వనం శ్రీనివాసులు, నీల బుచ్చయ్య, కుంచకూరి లక్ష్మణ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ద్వారా మానవత్వాన్ని చాటుతూ, సేవా కార్యక్రమాలతో సమాజానికి అండగా నిలవాలనే సందేశాన్ని ఈ హంగర్ రిలీఫ్ కార్యక్రమం అందించింది.

# బి ఎన్ ఆర్ కాలనీ దుర్గ మాత మండపం వద్ద కుంకుమ పూజ




దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణంలోని బి ఎన్ ఆర్ కాలనీ మండపం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత మండపంలో 8వ రోజు ఆదివారం మహిళలు అమ్మవారికి ఘనంగా పసుపు పూజా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారిని పసుపుతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన కుంకుమ పసుపు తో అమ్మవారు దైదీప్యమానంగా భక్తులకు దర్శనమిచ్చింది. కాలనీ మహిళలు అన్నారు. భారీ ఎత్తున హాజరైన మహిళలు అమ్మవారి వద్ద భక్తి కీర్తనలు ఆలపించగా భక్తులు ప్రసాదాలను సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ 8వ రోజు అత్యంత వైభవంగా పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల యమున, పానుగంటి వనజ, గార్లపాటి రజిని, వనం లత, వనం హర్షిత ,మిర్యాల భాను ,పానగంటి సుష్మ ,తో పాటు నిర్వాహకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఆసుపత్రి వద్ద ఉచిత అల్పాహారం



దేవరకొండ నీలగిరి వార్త లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొం డ ఆధ్వర్యంలో లయన్స్ సముద్రాల ధనంజయ మ నుమడు సముద్రాల రిధన్ జన్మదినాన్ని పురస్కరించు కొని ఆదివారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ లో ఆసుపత్రి చికిత్స కోసం వచ్చిన వారికి సహాయకులకు ఉచితంగా అల్పాహార పంపిణీ కార్యక్రమం చేపట్టారు .ఈ సంద ర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య మాట్లాడుతూ ధనుంజయ మనుమడు రిధన్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ పేదవారి ఆకలిని తీర్చడం కోసం లయన్స్ క్లబ్ చేపట్టే అల్పాహార కార్యక్రమంలో లయన్స్ సభ్యులతో పాటు పట్టణ ప్రజలు సైతం సహకరిస్తున్నారని తెలిపారు ఇలాంటి కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కాశి రెడ్డి రవీందర్ రెడ్డి, సెక్రెటరీ చిలుకూరి కాశీనాథ్ జోన్ చైర్మన్ గాజుల ఉషారాణి సీనియర్ లయన్స్ గాజుల రాజేష్, వస్కుల సత్యనారాయణ, నీల బుచ్చయ్య, దినేష్ తదితరులు పాల్గొన్నారు

# ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్ల వేతనాల పెంచుట కోరకు నూతన అగ్రిమెంట్ కు యాజమాన్యం సహకరించాలి

ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య.



నీలగిరి వార్త,హుజూర్ నగర్, అనూహ్యంగా పెరిగిన నిత్యావసరాల వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్లకు ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ యాజమాన్యం వేతనాలు పెంచాలని ఐ ఎన్ టి యు సి సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య గౌడ్ అన్నారు.

సోమవారం హుజూర్ నగర్ పట్టణం లోని మిర్యాలగూడ రోడ్డులో ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు చలికంటి జానయ్య ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి అనుబంధ ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బెల్లకొండ గురవయ్య హాజరై డ్రైవర్స్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడారు.ప్రస్తుతం యాజమాన్యాలు కాలం కాలేదు,పంటలు పండలేదు, ప్రాజెక్టుల్లో నీరులేదు అనే సాకులు చూపవద్దని,డ్రైవర్స్ కు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి క్రమంతప్పకుండా పెంచాల్సిన వేతనాల విషయంలో రైస్ మిల్ యాజమాన్యాలు జాప్యం చేయడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు.రైస్ మిల్ డ్రైవర్స్ కు వేతనాలు పెంచి వారికి భరోసాగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు మద్దం నాగేందర్, జిల్లా నాయకులు చింతకాయల రాము, యూనియన్ జనరల్ సెక్రటరీ మేకపోతుల వీరబాబు,గడ్డం నాగరాజు,ముత్యాలు విరయ్య,శీలం శీను,పగిడి వేంకన్న,మోదల సీతారాములు,కారింగుల అంజి,గుంజ లక్ష్మీనారాయణ,నాని,శాసనాల శ్రీను, నాగరాజు,కంకణాల రామయ్య,యల్లయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ తండాలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, తీగల చోరీ

**రూ.3 లక్షల విలువైన విద్యుత్ సామగ్రి అపహరణ.. పోలీసులకు సర్పంచ్ ఫిర్యాదు**

**విద్యుత్ శాఖకు భారీ నష్టం -- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

దేవరకొండ । నీలగిరి వార్త వెంకట్ తండా గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మ ర్‌తో పాటు విద్యుత్ తీగలు చోరీకి గురైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామపంచాయతీ పరిధిలోని ఓ వెంచర్‌లో విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సుమారు రూ.3 లక్షల విలువైన ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ తీగలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు విద్యుత్ శాఖ ఏఈ బొడ్డుపల్లి రాజేష్ తెలిపారు. ఈ ఘటనతో విద్యుత్ శాఖకు ఆర్థిక నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు.

వెంచర్‌లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ మాయం

వెంకట్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఓ వెంచర్‌లో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు అవసరమైన విద్యుత్ తీగలను ఏర్పాటు చేశారు. అయితే, గుర్తుతెలియని వ్యక్తులు ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ను, విద్యుత్ తీగలను అపహరించినట్లు సమాచారం. చోరీకి గురైన విద్యుత్ సామగ్రి విలువ సుమారు



రూ.3 లక్షలు ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ బొడ్డుపల్లి రాజేష్ వెల్లడించారు. ప్రజా అవసరాల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ సామగ్రి చోరీకి గురికావడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఈ చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించి, అపహరించిన సామగ్రిని తిరిగి స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

పోలీసులకు సర్పంచ్ ఫిర్యాదు

ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ భీముడు పోలీసు శాఖకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ నారాయణరెడ్డి తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ తీగలను ఎవరు అపహరించారు? ఈ చోరీ వెనుక ఎవరైనా ఉన్నారా? అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపడుతున్నారు.

నిందితుల గుర్తింపుపై దర్యాప్తు



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, తీగల చోరీకి పాల్పడిన గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చోరీకి సంబంధించిన పూర్తి వివరాలు, నిందితుల గుర్తింపు, అపహరించిన సామగ్రి ఆచూకీ వంటి అంశాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. దర్యాప్తు అనంతరం ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.
--- నీలగిరి వార్త, దేవరకొండ

# శరన్నవరాత్రి వేడుకల్లో భక్తి పారవశ్యం

**శ్రీ దుర్గాదేవి అవతారంలో అమ్మవారి పూజలు.. 108 కలశాలతో శ్రీ సాయినాథులకు సుగంధ చందనాభిషేకం**

**నవదుర్గా హోమం, కుంకుమార్చనతో ఆధ్యాత్మిక శోభ.. 108వ పుణ్యతిథి (సమాధి) ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు**

చింతపల్లి నీలగిరి వార్త,చింతపల్లి సాయి సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం (అక్టోబర్ 18) శ్రీ దుర్గాదేవి అవతార పూజలు, నవదుర్గా హోమం, కుంకుమార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదే సందర్భంగా శ్రీ సాయినాథుల వారి 108వ పుణ్యతిథి (సమాధి) ఉత్సవాలను పురస్కరించుకుని 108 కలశాలతో సుగంధ చందనాభిషేకం నిర్వహించడం విశేషంగా నిలిచింది. భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ పూజా కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించాయి.

శ్రీ దుర్గాదేవి అవతారంలో విశేష పూజలు
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని శ్రీ దుర్గాదేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. దుర్గాదేవి శక్తి, ధైర్యం, ధర్మా నికి ప్రతీకగా భక్తులు కొలుస్తారు. దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా భావించే నవరాత్రి పర్వదినాల్లో అమ్మవారి ఆరాధనకు విశేష ప్రాధాన్యత ఉంది.
ఈ సందర్భంగా అమ్మవారికి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తూ భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కృపతో కుటుంబాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని భక్తులు ప్రార్థించారు.

నవదుర్గా హోమం.. కుంకుమార్చన
ఉత్సవాల్లో భాగంగా నవదుర్గా హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. దుర్గాదేవి తొమ్మిది రూపాలను ఆరాధించే నవదుర్గా పూజలకు నవరా త్రుల్లో ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. లోకకల్యాణం, సర్వజన శ్రేయస్సు, శాంతి సౌభాగ్యాలు కలగాలని భక్తులు ఆకాంక్షించారు.
అనంతరం కుంకుమార్చన నిర్వహించి అమ్మవారిని భక్తితో పూజించారు. కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు అమ్మవారి అనుగ్రహం తమపై ఉండాలని ప్రార్థించారు. నవరాత్రి పూజా విధానాల్లో భాగంగా నిర్వహించే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తుల్లో భక్తిభావాన్ని మరింత పెంపొందించాయి.

108 కలశాలతో శ్రీ సాయినాథులకు సుగంధ చందనాభిషేకం

శ్రీ సాయినాథుల వారి 108వ పుణ్యతిథి (సమాధి) ఉత్సవాల సందర్భంగా 108 కలశాలతో సుగంధ చందనాభిషేకం నిర్వహించడం ఈ కార్యక్రమాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ విశేష అభిషేకంలో చందన సుగంధంతో సాయినాథులను ఆరాధించారు.
సాయినాథుల ఆరాధనలో భక్తి, విశ్వాసం, సేవాభావాలకు విశేష ప్రాధాన్యత ఉంది. సాయిబాబా బోధించిన శ్రద్ధ, సబూరి మార్గంలో



నడుస్తూ సర్వమత సమభావం, మానవసేవ, దయాగుణాలను అలవర్చుకోవాలని భక్తులు విశ్వసిస్తారు. 108 కలశాలతో నిర్వహించిన సుగంధ చందనాభిషేకం సాయినాథుల పట్ల భక్తులకున్న విశ్వాసాన్ని ప్రతిబింబించింది.

ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ఉత్సవాలు
శరన్నవరాత్రి సందర్భంగా శ్రీ దుర్గాదేవి అవతార పూజలు, నవదుర్గా హోమం, కుంకుమార్చనతో పాటు శ్రీ సాయినాథుల వారి పుణ్యతిథి ఉత్సవాలు నిర్వహించడం విశేష ప్రాధాన్యత సంతరించు కుంది. అమ్మవారి ఆరాధన, సాయినాథుల సేవలో భక్తులు పాల్గొంటూ దైవచింతనలో మునిగిపో యారు. దైవారాధన ద్వారా మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతాయని భక్తులు విశ్వసిస్తారు. నవరాత్రి పర్వదినాల్లో నిర్వహించే ఇలాంటి పూజా కార్యక్రమాలు భక్తుల మధ్య ఆధ్యాత్మిక ఐక్యతను పెంపొందించడంతో పాటు భారతీయ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల ప్రాముఖ్యతను చాటిచెబుతాయి. శ్రీ దుర్గాదేవి ఆశీస్సులు, శ్రీ సాయినాథుల అనుగ్రహం సర్వజను లపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

# సారన్న ఆధ్వర్యంలో నేడు సీ. ఎం. ఆర్. ఎఫ్. చెక్కుల పంపిణీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. సోమవారం మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య స్వగృహంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. 31 మంది లబ్ధిదారులకు రూ.62,70,000/- ఆర్థిక సహాయం కింద చెక్కుల రూపంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని, ఒకవైపు ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షల పెంచుతూనే మరోవైపు కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం వెచ్చించిన వ్యయాన్ని సీ.ఎం.ఆర్.ఎఫ్ కింద ఆర్థిక సహాయం అందిస్తూ పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని పేర్కొన్నారు. అలాగే నిమ్స్ ఆసుపత్రిలో లో వైద్య చికిత్స కోసం అవసరమైన లబ్ధిదారులకు ఎల్. ఓ. సీ. ని జారీ చేస్తూ పేద కుటుంబములకు కార్పొరేట్ వైద్యాన్ని అందించి బాసటగా నిలుస్తుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ మెంబర్ టైగర్ నల్లగొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష- శ్రీమన్, ధూపం సంపత్, ,దామెర స్వర్వేషం, జన్ను రవి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, జిల్లా.ఎస్.సీ్స అధ్యక్షుడు సిలువేరు శ్రీనివాస్, ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ భాష్పాక సదానందం, డిసిసి ఉపాధ్యక్షుడు కూరతోట సాధానందం సోషల్ మీడియా వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి , వరంగల్ జిల్లా మహిళా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు గిరి గిరి పుష్పక్క , ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ కోదాటి అనిల్,
సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎల్ శ్రీనివాస్, భూపాల్, ఎన్ ఎస్ యు ఐ మాజీ నగర అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురళి, భూపాల్, గిన్నరపు రాజు, బోలుగొడ్డు అనిల్, మురళి , రాముల బాబు, నరిగే శ్రీను, బైరబోయిన చంద్ర మౌళి, తోట బాలరాజు, వెల్దండి లక్ష్మణ్, కాశెట్టి వేణు, వసుకుల ఉదయ్, ఎండి ఆజం , కూచన ఏకాంబరం, బిసపాక శ్రీనివాస్, ఎస్కే ఇమ్రాన్, క్యాతం వేణు,గుండేటి సతీష్. యూత్ కాంగ్రెస్ నాయకుడు వరుణ్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు



కొమ్ముల సందీప్, బత్తుల వినోద్, ఇనుగాల బాబు, ఈటల ఉమేందర్, యాదగిరి, బండ్ల సురేందర్, ఇంతియాజ్ తూర్పు నియోజకవర్గం లోనీ ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని సారన్న తెలిపారు.

## దుర్గమ్మ ఉత్సవాలకు దాతల చేయూత...

**సంపత్ దంపతుల రూ.51,116 విరాళం..**

**శ్రీశైలం గౌడ్ సౌండ్ బాక్సుల అందజేత**



గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి అక్టోబర్ 19: దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు దాతలు తమ వంతు సహకారం అందిస్తున్నారు. గట్టుపల్ మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు నామాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కంచుకుంట్ల సంపత్, వసంతలక్ష్మి దంపతులు రూ.51,116 విరాళంగా అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరమల్ల శ్రీశైలం గౌడ్ సుమారు రూ.30 వేల విలువైన సౌండ్ బాక్సులతో పాటు రూ.5,016 నగదును ఆలయ కమిటీకి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు వెంకటరమణ శర్మ, సర్పంచ్ జగన్నాధం, ఉపసర్పంచ్ కమ్మం లక్ష్మయ్య, బిమగని మల్లేశం, మాధగని సత్తయ్య, భవాండ్ల శ్రీనివాస్, మోదుగు సత్తిరెడ్డి, అల్వాల్‌రెడ్డి, పగడాల రాజు, గజావెల్లి లక్ష్మయ్య, మాధగని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నీలగిరి వార్త /అక్టోబర్ 19/నల్గొండ జిల్లా ప్రతినిది :శంకర్ మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ 2వ వార్డులో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు లిబత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు... అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా.

**అమ్మవారికి మహిషాసుర మర్దిని అలంకరణ.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.భద్రకాళీ దేవస్థానంలో దేవీశరన్నవరాత్రులు తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహిషాసురమర్ధిని గా అలంకరించి పూజానాధలు నిర్వహించారు. వరాహ పురాణాన్ని అనుసరించి సిద్ధిధాత్రి దుర్గాక్రమంలో బోధాయనోక్త నవరాత్ర కల్పాన్ననుసరించి శుంభహా దుర్గా క్రమంలోనూ అమ్మవారికి పూజారాధనలు జరిపారు. ఉదయం వసంతోత్సవం చతురస్తసేవ, సాయంకాలం విమానక సేవ (సర్వభూపాల వాహనసేవ) అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అనేక మంది భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. రేపు ఉదయం నవరాత్ర మహోత్సవముల పూర్ణాహుతి నిర్వహించబడుతుంది. ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా గోవా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విశ్వజిత్ రాణే దేవ్యా రాణె, ఎం. ఎల్.ఏ గోవా, ఐశ్వర్య రాణే, అరుంధతి రాణె కరీంనగర్ వాస్తవ్యులు యాదా సత్యదీప్-ప్రవళిక దంపతులు, యాదా రూహి తదితరులున్నారు.

సోమవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణా రాష్ట్ర ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయి తదితరులున్నారు. పూజానంతరం ప్రధానార్చకులు భద్రకాళి శేషు మహదాశీర్వచనం నిర్వహించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు కమటం వేణుగోపాల్, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, చిదర అంజనీదేవి, కల్లూరి పవన్ కుమార్, కారెంగుల సురేష్ బాబు, మాడిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్సాఫ్ కలెక్టర్ అమ్మా.

**చిన్నారుల భద్రతకు సలాం!**

**వరంగల్ కలెక్టర్ మేడమ్‌కు మహిళల సెల్యూట్!**

**సద్దుల బతుకమ్మలో చిన్నారుల భద్రతకు ప్రత్యేక రిస్ట్ బ్యాండ్లు**

**ఉర్సుగుట్ట వద్ద చిన్నారులకు రిస్ట్ బ్యాండ్లు అందజేసిన.**

**ఖిలా వరంగల్ తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా చిన్నారుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు మహిళలు అభినందనలు తెలియజేస్తున్నారు. పండుగ వేడుకల్లో పిల్లలు తప్పిపోకుండా వారి చేతికి తల్లిదండ్రుల మొబైల్ నంబర్లు ఉన్న రిస్ట్ బ్యాండ్లను వేయించే ప్రత్యేక ఏర్పాట్లు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. కలెక్టర్ మేడమ్‌కు సెల్యూట్" అంటూ ప్రశంసిస్తున్నారు.

వరంగల్ నగరంలోని పలు ప్రధాన కేంద్రాల్లో సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారుల సమన్వయంతో చిన్నారులకు తల్లిదండ్రుల మొబైల్ నంబర్లు ముద్రించిన రిస్ట్ బ్యాండ్లను అందజేస్తున్నారు.

ఉర్సుగుట్ట వద్ద రిస్ట్ బ్యాండ్ల పంపిణీ ఖిలా వరంగల్ మండలం ఉర్సుగుట్ట వద్ద ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఖిలా వరంగల్ మండల తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్ చిన్నారులకు తల్లిదండ్రుల మొబైల్ నంబర్లు ఉన్న రిస్ట్ బ్యాండ్లను అందజేశారు. పండుగ రద్దీలో పిల్లలు తప్పిపోయిన సందర్భంలో వారిని గుర్తించి, తల్లిదండ్రులకు సమాచారం అందించేందుకు ఈ రిస్ట్ బ్యాండ్లు ఉపయోగపడనున్నాయి. ముందస్తు జాగ్రత్తగా చేపట్టిన ఈ చర్య తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తోంది.

రిస్ట్ బ్యాండ్‌పై తల్లిదండ్రుల ఫోన్ నంబర్లు!సద్దుల బతుకమ్మ వేడుకల్లో చిన్నారులు తప్పి పోయినప్పుడు వారి చేతికి ఉన్న రిస్ట్ బ్యాండ్‌పై నమోదైన తల్లిదండ్రుల మొబైల్ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించే అవకాశం ఉంటుంది. దీంతో చిన్నారులను వారి కుటుంబ సభ్యుల వద్దకు సురక్షితంగా చేర్చేందుకు వీలవుతుంది. భారీ జనసందోహం ఉండే పండుగ వేడుకల్లో ఇలాంటి ముందస్తు జాగ్రత్తలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మహిళలు అభిప్రాయపడుతున్నారు.

చిన్నారుల భద్రతకు పెద్దపీట.. మహిళల హర్షం.

సద్దుల బతుకమ్మ వంటి భారీ వేడుకల్లో చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేయడం అభినందనీయమని మహిళలు పేర్కొంటున్నారు. పిల్లల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు, ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న అధికారులకు అభినందనలు తెలుపుతున్నారు.

బతుకమ్మ సంబరాలు ఆనందంగా సాగాలి.. ప్రతి చిన్నారి క్షేమంగా ఇంటికి చేరాలి" అంటూ కలెక్టర్ చొరవను మహిళలు ప్రశంసిస్తున్నారు.

## గట్టుప్పల్ మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**కాంగ్రెస్ యువ నాయకుడు దోర్నాల భరద్వాజ్**



గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 19 : గట్టుప్పల్ మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దోర్నాల భరద్వాజ్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రజలంతా దసరా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరికీ విజయాలు చేకూరాలని భరద్వాజ్ ఆకాంక్షించారు.

## కొత్తవాడలో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో అన్నప్రసాద వితరణ ప్రారంభించిన.

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ ఎలగం లీలావతి సత్యనారాయణ,**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.సోమవారం 23వ డివిజన్ కొత్త వాడ యందు నవరాత్రి ఉత్సవాల భాగంగా వారాహిణి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మ వారి మండపం వద్ద పాల్గొని దర్శించుకొని అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ , వరంగల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణకి అనంతరం వీరికి కమిటీ వారు శాలువాతో సత్కరించారు ఇట్టి కార్యక్రమంలో 22వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బస్వారాజు కుమార్, కొక్కుల సతీష్,చిప్ప వెంకటేశ్వర్లు చల్లా కుమారస్వామి, శ్రీమాన్,మరియు కమిటీ సభ్యులు, సాయి, పాక శివ, ప్రసన్న, భాషి, పృథ్వి, గణేష్, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి.

**నగర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు.**

**జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పర్వదినం నగర ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం ఆయురా రోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐకమత్యం మరింత బలపడాలని కోరుకుంటూ నగర ప్రజలందరికీ హృదయపూర్వక విజయద శమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉర్సు గుట్ట ప్రాంతంలో నవంబర్ 6న జరిగే నరకాసుర వద కార్యక్రమానికి

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును ఆహ్వానించిన.**

**నిర్వహణ కమిటీ సభ్యులు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. ప్రాచీన కాలంలో జరిగిన యదార్ధమైన సంఘటనలను నేటి తరానికి తెలియపరిచే దీపావళి పం డుగ సందర్భంగా జరుగు నరకాసురవధ కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని మాజీ శాసనమండలి సభ్యులు కొండ మురళీధర్ రావు అన్నారు శనివారం రోజున నరకాసురవద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో కొండ మురళీధర్ రావు కు పూల మొక్కను అందజేసి నవంబర్ ఆరో తారీఖున సాయంత్రం న జరుగు నరకాసుర వద ఉత్సవాలకు విచ్చేయవలసినదిగా ఆహ్వానించినారు మాజీ శాసనమండలి సభ్యులు కొండ మురళీధర్ రావు మాట్లాడుతూ అనేకవ్యయ ప్రయాసలకు కూడుకున్న కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి అన్ని సౌకర్యములు సమకూర్చుటకు తాను శాయశక్తుల కృషి చేస్తానని నా వంతు కర్తవ్యం గా నరకాసుర వద ఉత్సవాల జరుగు ఖర్చులలో ఒక లక్ష రూపాయలు విరాళం ఇస్తున్నానని మురళీధర్ రావు తెలియపరచి వెంటనే లక్ష రూపాయలు నగదు కమిటీకి అందజేసినారు ఈ కార్యక్రమంలో నరకాసుర వద ఉత్సవ కమిటీ ప్రతినిధులు మరుపల్ల గౌతం ,ఆవునూ రి రామ్మూర్తి ,దూడే బాల, కొమురెల్లి ,శెట్టి మోహన్, తవుటం నరసింహ ,ద్రౌపతి సురేష్, కుండె రాజు ,పోలం రంజిత్ ,దాసరి రాజు, కుండె సదానందం, గౌడ కోటేశ్వర్, బలభద్ర శివకృష్ణ లు ఉన్నారు.

## 29వ డివిజన్ రామన్నపేటలో ప్రియదర్శిని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రుల సందర్భంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. ఆదివారం 29వ డివిజన్లోని రామన్నపేటలో ని ప్రియదర్శిని యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఈరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆడువాలా గిరిధర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, బొమ్మ సురేష్, నాయకులు కాసర్ల చంద్రమౌళి, బిట్ల రవీందర్, గద్వాల కృష్ణవేణి, శ్రీరాముల సురేష్, నల్ల శ్రీనివాస్, సుతారి కళ్యాణి, సునీత, హరిత,కావటి దినేష్, పాక లక్ష్మణ్ మహేష్, నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు, మహిలలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది, ఇక్కడ ప్రత్యేకంగా నిర్వాహకులు అమ్మవారిని లింగ భైరవి రూపంలో తయారు చేయించి నవరాత్రులు పూజా కార్యక్రమాలు నిర్వహించడం విశేషమని ఈ లింగ భైరవి అమ్మవారి కృపాకటాక్షాలు నగర, జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుతూ కార్యక్రమాన్ని నిర్వహించిన వారిని అభినందించడం జరిగింది.

## ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన

### పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి.




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.పరకాల పట్టణంలోని అంగడి మైదానంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అంతకముందు ఆత్మకూరు,గుడెప్పాడ్ గ్రామాల్లో నిర్వహిం చిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే దామర చెరువు వద్ద బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఆత్మగౌరవానికి, ప్రకృతిపై ప్రేమకు ప్రతిబింబమని అన్నారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మన సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందిస్తుందని అన్నారు. ఆడబిడ్డలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంట్లో ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ మహిషాసురమర్ధిని దేవి అలంకారంలో అమ్మ వారిని పూజించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: జిల్లా కేంద్రం లోని వైద్యనాత్ కాలనీలో శ్రీ సింహాసనేశ్వరి దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గ మాత అమ్మ వారిని తొమ్మిదవ రోజైన ఈ రోజు శ్రీ మహిషాసురమర్ధిని దేవి మాతా అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేసి దూప, దీప, నైవేధ్యాలు సమర్పించారు. అత్యంత భక్తిశ్రద్ధ లతో అమ్మ వారిని కాలనీవాసులందరూ కలిసి పూజించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహాసనేశ్వరి దుర్గా మాత ఉత్సవ సమితి సభ్యులు, సుధీర్ రెడ్డి, కృష్ణ రెడ్డి ,విష్ణు, లక్ష్మణ్,నివాస్, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో రావణవధ కు ఏర్పాట్లు పూర్తి.

**– దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ .**

**ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి కరపత్రాల ఆవిష్కరణ.**

రంగశాయిపేటలోని మహంకాళి దేవాలయ ఆవరణలో రావణవద కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అన్నారు.ఆదివారం రోజున మహంకాళి దేవాలయ ఆవరణలో దసరా ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ గతంలో 1984వ సంవత్సరంలో ఆనాటి పెద్దలు రావణ వధ కార్యక్రమానికి శ్రీకారం చుడితే 2003 వ సంవత్సరం నుండి ప్రతి ఏటా క్రమం తప్పకుండా గ్రామ పెద్దలందరి సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. విజయదశమి పండుగను పురస్కరించుకొని మంగళవారం రోజున సాయంత్రం మహంకాళి గుడి ఆవరణలో నిర్వహించే ఈ రావణ వద కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, తూర్పు శాసనసభ్యులు కొండా సురేఖ మురళీధర్ రావు, విశిష్ట అతిథిగా కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (ఖఖణూ) చైర్ పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జి డబ్ల్యు ఎం సి మాజీ మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్, గౌరవ అతిథులుగా వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ మంత్రి శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య, ప్రత్యేక అతిథులుగా హైదరాబాద్ ఫస్ట్ అడిషనల్ ఫ్యామిలీ కోర్టు కం 14వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి డాక్టర్ కంచ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు శంకేసి శంకర్ రావు, 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్ లు విచ్చేస్తున్నారని గుండు పూర్ణచందర్ తెలిపారు. ఈ సంవత్సరం 36 ఫీట్ల రావణ ప్రతిమ తోపాటు వివిధ రకాల మిరిమిట్లు గొలిపే బాణాసంచాలను ఏర్పాటు చేశామని అన్నారు. జి డబ్ల్యు ఎం సి ద్వారా పూర్తిస్థాయిలో లైటింగ్, స్టేజి, మైదానమంతా డస్ట్ పోయించడంతో పాటు ఆర్ అండ్ బి ద్వారా భారీ కేడింగ్, అగ్నిమాపక శాఖ ద్వారా ఫైర్ ఇంజన్ ను కూడా ఏర్పాటు చేయిస్తున్నామని అన్నారు.

ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ మంగళవారం రోజున సాయంత్రం ఏడు గంటల నుండి అత్యంత వైభవంగా నిర్వహించే ఈ రావణ వధ కార్యక్రమంలో ముందుగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహంకాళి ఆవరణకు చేరుకుంటామని వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆర్కెస్ట్రా ప్రోగ్రాం కూడా ఏర్పాటు చేశామని అన్నారు. కావున పుర ప్రజలంతా ఈ రావణ వద కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు పరికిపండ్ల రాజేశ్వర్ రావు, కోశాధికారి కొక్కొండ భాస్కర్, ముఖ్య సలహాదారులు ముత్తినేని రామమూర్తి, మండల లక్ష్మయ్య, బివి రామకృష్ణ ప్రసాద్, డాక్టర్ పోతు దర్శనం, చిమ్మని చంద్రమౌళి, కార్యనిర్వాహక కార్యదర్శులు బక్కి వంశీ, కార్యదర్శులు బజ్జూరి వీరేశం, పస్తం బిక్షపతి, కత్తెరపల్లి వేణు, కార్యవర్గ సభ్యులు గుండు నవీన్ కుమార్, కన్నెబోయిన కుమార్, ఇట్టబోయిన ప్రదీప్ లతోపాటు పాలకుర్తి సుమన్ గౌడ్, శంకేసి అనిల్ కుమార్, మండల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న -ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**దాస్యం వినయ్ భాస్కర్,నన్నపనేని నరేందర్‌తో కలిసి ప్రత్యేక పూజలు.**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఓరుగల్లు ఇలవేల్పు శ్రీ భద్రకాళి అమ్మవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు,రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనతో పాటు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్,మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. కాకతీయుల కాలం నాటి చారిత్రక పుణ్యక్షేత్రమైన భద్రకాళి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా దుర్గామాత అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన రవిచంద్రకు ఆలయ కమిటీ సభ్యులు,అధికారులు,వేద పండితులు మేళతాళాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం రవిచంద్రతో పాటు దాస్యం వినయ్ భాస్కర్,నన్నపనేని నరేందర్ తదితరులు తమ గోత్రనామాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.పూజల అనంతరం ప్రధాన అర్చకులు శేష అయ్యగారు.వేద పండితులు నాగరాజు శర్మ, అరవింద్ శర్మ, వారికి శాలువాలు కప్పి సత్కరించారు.అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు పలికారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి ఈవో ఓ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రాయల సునీత, సూపర్డెంట్ కుచన హరినాథ్,మున్నూరు కాపు నాయకులు కూసం శ్రీనివాస్, సిబ్బంది నాగులు, సందీప్, ప్రభాకర్, తదితరులతోపాటు విఆర్సి యూత్ సభ్యులు పాల్గొన్నారు.భద్రకాళి అమ్మవారికి తొమ్మిది రోజుల పాటు పూలంగి సేవలు వద్దిరాజు రవిచంద్ర.వరంగల్‌లోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవస్థానంలో నిర్వహించనున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో అమ్మవారికి పూలంగి సేవలు నిర్వహించే భాగ్యం తమ కుటుంబానికి లభించడం అదృష్టంగా భావిస్తున్నామని రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం శ్రీ భద్రకాళి అమ్మవారికి, అమ్మవారి శేష వాహనాలకు వివిధ రకాల పుష్పాలు, గజమాలలతో పూలంగి సేవలు నిర్వహిం చినట్లు వెల్లడించారు. రంగుర ంగుల పుష్పాలతో అమ్మవారిని, వాహనాలను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ పవిత్రమైన సేవలో భాగస్వాములయ్యే అవకాశాన్ని తమ కుటుంబానికి కల్పించిన శ్రీ భద్రకాళి అమ్మవారికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : మందమర్రి పట్టణంలో ఆదివారం రాత్రి సద్దుల బతుకమ్మ పండుగను సింగరేణి పాఠశాల మైదానంలో ఇల్లందు క్లబ్ లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మరియు సేవా సమితి అధ్యక్షురాలు ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేసి వేడుకలను ప్రారంభించారు. సింగరేణి పాఠశాల మైదానంలో ఆటపాటలతో కోలాహలంలా జరిగిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు తమ బతుకమ్మలతో తరలివచ్చారు. తీరొక్క పూలతో పేర్చిన రంగురంగుల బతుకమ్మలతో ప్రాంగణమంతా కళకళలాడింది. మహిళలంతా కలిసి కోలాటాలు ఆడుతూ, బతుకమ్మ పాటలతో స్కూల్ మైదానంలో మార్మోగించారు. జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు సద్దుల బతుకమ్మ పండుగ ప్రతీక అన్నారు. ప్రకృతిని, పూలను, మహిళా శక్తిని పూజించే ఏకైక విశిష్టమైన పండుగ ఇదే అన్నారు. సింగరేణి కుటుంబాలన్నీ ఒకే చోట చేరి ఇంతటి పెద్ద ఎత్తున, ఐక్యతతో సంబురాలు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరి జీవితాల్లో ఈ పండుగ వెలుగులు నింపాలని, సింగరేణి సంస్థ మరింత ప్రగతి పథంలో పయనించాలని అకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి సంబురాలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, రెండవ, మూడవ బహుమతులతో పాటు, మరో ఐదుగురికి కన్సోలేషన్ బహుమతులను రాధాకృష్ణ శ్రీవాణి దంపతుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం,జి. ఎల్. ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సీ వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్, సి.ఓ.ఎం.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 14వ వార్డులోని దుర్గామాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:

హైందవ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్నదానం మహాదానమని, ఇలాంటి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. హైందవ సేవా సమితి సభ్యులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, 14వ వార్డ్ కౌన్సిలర్ రామిశెట్టి హర్షిత, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధ పూజలో పాల్గొన్న జి.ఎం రాధాకృష్ణ



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : దసరా పండుగను పురస్కరించుకుని సోమవారం మందమర్రి ఏరియా సెంట్రల్ వర్క్ షాప్‌లో ఆయుధ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ హాజరై, వర్క్ షాప్‌లోని పరికరాలకు, యంత్రాలకు, పనిముట్లకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ మన నిత్య జీవితంలో ముఖ్యంగా పారిశ్రామిక రంగానికి మనం ఉపయోగించే పనిముట్లు, యంత్రాలే ఆయుధాలు అన్నారు. మన జీవనోపాధికి, సంస్థ పురోగతికి దోహదపడే ఈ యంత్రాలను, పరికరాలను దైవసమానంగా భావించి పూజించడం మన సాంప్రదాయం అన్నారు. నిరంతరం కష్టపడే కార్మికులకు ఈ పనిముట్లే కొంగుబంగారం అని ప్రతీ కార్మికుడు విధి నిర్వహణలో భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, యంత్రాలను జాగ్రత్తగా పర్యవేక్షించుకుంటూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అన్నారు. సంస్థ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమైనదని ఈ పావన దసరా పండగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సింగరేణి సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ ఉద్యోగులకు, కార్మికులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి ఎల్. ప్రసాద్, ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి, నరేష్ ఇంచార్జ్ డివై జీఎం వర్క్‌షాప్, ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ సాలేంద్ర సత్యనారాయణ దంపతులు, ఏ.ఐ.టీ.యూ.సీ వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్ దంపతులు, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు దంపతులు, సదానందం, శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ శర్మ కార్మికులు పాల్గొన్నారు.




# రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ అసత్య ఆరోపణలు

**వాస్తవాలు తెలుసుకోకుండా విమర్శలు చేయడం సిగ్గుచేటు**

**గతం కంటే మెరుగ్గా బతుకమ్మ ఏర్పాట్లు చేశాం**

**చల్లా హరిశంకర్ వ్యాఖ్యలపై మండిపడ్డ బీజేపీ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ కౌంటర్..**



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

రాజకీయ లబ్ధి, ప్రచార ఆర్భాటం కోసమే బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని బిజెపి కార్పొరేటర్ సోమిడి వేణు ఘాటుగా విమర్శించారు. బతుకమ్మ ఏర్పాట్లపై బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. సోమవారం స్థానిక ఎస్బిఎస్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమిడి వేణు మాట్లాడారు. పండగ సమయంలో ప్రతిపక్ష నాయకులు ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి, ప్రచారం కోసం అవాస్తవాలు మాట్లాడటం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. గతం కంటే తమ పాలకవర్గం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ పండగ ఏర్పాట్లను ఎంతో ఘనంగా నిర్వహించిందని స్పష్టం చేశారు.రూ. 3 కోట్లతో 28 బతుకమ్మ పాయింట్ల వద్ద సదుపాయాలు బతుకమ్మ వేడుకల కోసం రూ. 3 కోట్ల నిధులు కేటాయించి, మొత్తం 28 బతుకమ్మ పాయింట్ల వద్ద అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. ఆడబిడ్డలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్, సౌండ్ సిస్టమ్ స్టోన్ డస్ట్ చదును, బారికేడింగ్ పారిశుధ్యం, మంచినీటి సదుపాయాలువంటి అన్ని సౌకర్యాలు కల్పించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిన్నటితో సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రశాంత వాతావరణంలో గొప్పగా ముగించామని వివరించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు తమ పాలకవర్గం, అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయడంలో సంపూర్ణంగా సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పనులను చూడకుండా, ఉనికి చాటుకోవడం కోసం బీఆర్ఎస్ నాయకులు బురదజల్లే యత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో దుర్గమాత నిమజ్జన ఉత్సవాలను ఎప్పుడైనా పట్టించుకున్నారా? అని సోమిడి వేణు ప్రశ్నించారు. తమ పాలకవర్గం చరిత్రలో మొదటిసారిగా దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గమాతల నిమజ్జనానికి కూడా భారీ ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. మానకొండూరు, కొత్తపల్లి చెరువులను ఎంపిక చేసి క్రేన్లు, బారికేడింగ్, తాగునీరు, పారిశుధ్యం వంటి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. గతంలో గణేష్, బతుకమ్మ ఉత్సవాలను నామమాత్రంగా చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.

8 నెలల్లోనే వందలాది కోట్ల నిధులు.. అభివృద్ధికి శ్రీకారం

తమ పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన 8 నెలల్లోనే వందలాది కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి నగర అన్ని రంగాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటోందని, ఇవన్నీ ప్రజల కళ్ళముందే కనిపిస్తున్నాయని చెప్పారు. ప్రతిపక్ష నాయకులు కోడిగుడ్డు మీద ఈకలు పీకే రకంగా వ్యవహరించడం సిగ్గుచేటని, బతుకమ్మ పండగను సాకుగా మలచుకుని రాజకీయం చేయడం తగదని హితవు పలికారు. నిజాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు మేకల వెంకటేష్, ఏపీపీ చంద్ర, మాసం గణేష్, మండన్నా, గజే శివరాం, పవన్ కళ్యాణ్, సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో ఘనంగా ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఖండ కు చెందిన చిగురుమామిడి మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంసేవకులు సంప్రదాయ గణవేష్ ధరించి శస్త్ర పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ఎస్ఎస్ కరీంనగర్ ప్రచార ప్రముఖ్ గీకూరి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి, శమీ పూజ నిర్వహించిన అనంతరం స్వయంసేవకులను ఉద్దేశించి ప్రసంగించారు.విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, సమాజంలో ధర్మాన్ని, సాంస్కృతిక విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ గత 100 సంవత్సరాలుగా స్వచ్ఛందంగా దేశ సేవలో నిమగ్నమై ఉందని, వ్యక్తి నిర్మాణం ద్వారానే బలమైన, సమర్థవంతమైన దేశ నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుత సమాజంలో యువత దేశభక్తిని పెంపొందించుకుని, సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. కుల, మత భేదాలు లేకుండా సమాజమంతా ఏకతా భావంతో ముందుకు సాగినప్పుడే సుదృఢ భారత్ సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి స్వయంసేవకుడు పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ వస్తువుల వినియోగం వంటి పంచ పరివర్తన సిద్ధాంతాలను తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ , మొగిలి సంపత్ , మురళి పెద్ద సంఖ్యలో స్వయంసేవకులు, సంఘ పరివార్ నాయకులు, ప్రముఖులుగ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఎం- జేఏసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) పరిధిలో గత 20 సంవత్సరాలుగా వివిధ 78 కేడర్లలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్ హెచ్ ఎం-జేఏసీ ఉద్యోగుల ప్రతినిధులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా వైద్య ఆరోగ్యశాఖలో వివిధ కేడర్లలో సేవలందిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, రెగ్యులరైజేషన్‌తో పాటు తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి అండగా ఉంటుందని తెలిపారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను




సంబంధిత ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు.ఎన్ హెచ్ ఎం-జేఏసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్ హెచ్ ఎం-జేఏసీ అధ్యక్షులు తల్లపల్లి సుమన్, మారుతి, హరీష్, పద్మజ, సందీప్, మనోజ్ కుమార్,భారత్ కుమార్, ప్రవీణ్, అశ్విని, హరీష్ గౌడ్,అఖిల్ గౌడ్, నవీన్, వేణు మాధవ్, కవిత,స్వరూప, సుజాత, సరిత, ఇంద్ర, స్వప్న, సునీత, యాద్దామా, అన్నపూర్ణ ఉన్నారు.

# బతుకమ్మ, విజయదశమి పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకలుగా నిలిచే బతుకమ్మ, విజయదశమి (దసరా) పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతిలో సహజంగా లభించే వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, మహిళలు, యువతులు, బాలికలు తొమ్మిది రోజుల పాటు సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించుకోవడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, సామూహిక ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విజయదశమి పర్వదినం జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, సిరిసం పదలు నింపాలని ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రతి ఒక్కరిలో నూతనోత్సాహాన్ని నింప డంతో పాటు మరిన్ని విజయాలు సాధించేందుకు దోహదపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు.జిల్లా ప్రజలందరూ బతుకమ్మ, విజయదశమి పండుగలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఈ సందర్భంగా సూచించారు.

# ఫుడ్ పాయిజన్ తో పలువురి అస్వస్థత

**12 మంది పెద్దలు.. నలుగురు చిన్నారులకు ఆసుపత్రిలో చికిత్స**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం అన్నారం గ్రామంలో ఓ విందు కు హాజరై వారిలో కొందరు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారు. విందులో మాంసాహారం తినడం వల్ల వీరికి ఫుడ్ పాయిజన్ కు గురైనట్లు తెలుస్తుంది. నలుగురు చిన్నారులు, 12 మంది పెద్దలు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారు. వీరిని బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి



తరలించారు. ఆస్పత్రిలో చికిత్సలు అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న బాన్స్వాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి అస్వస్థతకు గురైన వారిని పరామర్శించి అస్వస్థతకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్య సిబ్బందికి ఆర్డీవో సూచించారు.

Printed , Published AND Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V. M. PRINTER'S Plot no 108,Shivashankar Colony , Kuntloor (v ), Abdullapurmet (m), Rangareddy district, Telangana. Published at V. M. PUBLICATIONS,plot no 108,Shivashankar colony, Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana state. Pin: 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO : APTEL : 31957 / 2009. CELL NO : 9676549223.